# కథ 2010



21



# KATHA - 2010

*Collection of best Short Stories of the year 2010*

*Released*
**on 13th November 2011 at Kothagudem by**
**Ampasayya Naveen**

*Publication No. 21*

*Writers*
Dr. V. Chandrasekhara Rao, Bejjarpu Ravinder, Madhurantakam Narendra, Mohammed Khadeerbabu, Bhagavantam, Pasupuleti Geeta, Tallavavajhala Patanjali Sastry, Vadrevu China Veerabhadrudu, Peddinti Ashok Kumar, Satish Chander, Rama Chandramouli, Chintapatla Sudarshan, Kasibhatla Venugopal.

*Editors*
**Vasireddy Naveen**
**Papineni Sivasankar**

*Publication*
**Katha Sahiti**
164, Ravi Colony, Trimulgherry,
Secunderabad - 500 015 Ph.: 040-2779 7691

*Copies available at*
**Visalandhra Book House,** Bank Street, Hyd. and its Branches in A.P., **Navodaya Book House,** Kachiguda, Hyd., **Navodaya Publishers,** Eluru Road, Vijayawada, **Disa Pusthaka Kendram,** Chikkadpally, Hyd., **Telugu Book Shop,** Kachiguda, Hyd., **Prabhava,** Pogathota, Nellore, e book: **www.kinige.com.**

Composed & Designed at **Akshara Creators,** Hyderguda
Hyderabad - 500 029. Ph.:23244088.

Printed at **Charita Impressions,** Azamabad Industrial Area,
Hyderabad. Ph.: 27678411.

**₹50 $: 10**

# మా మాట

కథలు కాలానికి కట్టిన వంతెనలు. కథల్ని నెమరేసుకుంటూ ఒక్కో వంతెన మీద తాపీగా ప్రయాణం చేయటం ఓ అనుభవం. అలాంటి అనుభవాలకు ఆలంబన ఈ కథల సంకలనాలు. 21 సంవత్సరాల ప్రయాణం ఇది. 142 మంది రచయితల 285 కథలతో 21 సంకలనాలతో ఈ ప్రయాణం సాగుతోంది.

2010లో వివిధ పత్రికల్లో వచ్చిన కథల నుండి ఎంపిక చేసిన 13 కథలు ఈ సంకలనంలో ఉన్నాయి. నాలుగైదు కథలు మాత్రమే రాసిన కొత్త తరం రచయితల నుంచి డజన్ల కథలు రాసిన సీనియర్ కథకుల వరకూ ఈ సంకలనంలో వున్నారు. ఇవి మాత్రమే ఉత్తమ కథలు అని అనలేం కానీ, ఇవి మా దృష్టిలో ఉత్తమ కథలు.

కథల ఎంపికలో మా పద్ధతిలో మేం కొన్ని ప్రమాణాలు పాటిస్తున్నాం. ఈ ఎంపిక పట్ల అప్పుడప్పుడు కొంత అసంతృప్తి వ్యక్తమవుతున్నా సాధారణ పాఠకులు, కథా ప్రియులు ఈ సంకలనాలను ఆదరిస్తూనే ఉన్నారు. ఈ ఆదరణ ఉన్నంత కాలం మా ప్రయత్నం నిరాటంకంగా కొనసాగుతూనే ఉంటుంది.

ఈ నిరాటంక ప్రయత్నానికి నైతిక బలాన్ని ఇచ్చి ముందుకు నడిపిస్తున్నది **కె. శివారెడ్డి, చేకూరి రామారావు, భమిడిపాటి జగన్నాథరావు, జంపాల చౌదరి, అల్లం రాజయ్య, నవోదయ రామ్మోహనరావు** గార్లు.

ఈ సంకలనానికి అందమైన పెయింటింగ్స్ ముఖచిత్రాలుగా అందించిన ప్రముఖ చిత్రకారుడు, కథాసాహితికి ఆత్మీయ మిత్రుడు ప్రభాకర్‌కి కృతజ్ఞతలు. ఈ సంకలనంలోని కథలకు ఆయా పత్రికలలోని చిత్రాకారులు వేసిన బొమ్మలను వాడుకొన్నాం. వారికీ కృతజ్ఞతలు.

ఎప్పట్లానే ఈ సంకలనానికీ తన సృజనాత్మకతను ఆభరణంగా అద్దిన **అక్షర సీతకి**, మొదట్నుంచీ ఈ సంకలనాలను అచ్చువేస్తున్న చరిత ఇంప్రెషన్స్ **పరుచూరి సుబ్బయ్యకీ** కృతజ్ఞతలు చెప్పడం కేవలం లాంఛనం మాత్రమే.

ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ నగరాలతో పాటు ఫిలడెల్ఫియా, బెంగుళూరు, ఢిల్లీలతో సహా పదహారు చోట్ల ఆవిష్కరణ సభలను ఒక ఉత్సవంలా జరుపుకోవడానికి ప్రోత్సహించి, సహకరించిన మిత్రులందరికీ కృతజ్ఞతలు.

ఆలస్యంగా విడుదలవుతున్నా ఈ సంకలనాన్నీ పాఠకులు సాదరంగా ఆహ్వానిస్తారని ఆశిస్తూ...

మీ

**కథాసాహితి**

# కృతజ్ఞతలు

**గ**త పన్నెండు సంవత్సరాలుగా శాశ్వత ప్రాతిపదికన **ఉత్తర అమెరికా తెలుగు సంఘం (TANA)** వారు అందిస్తున్న ఆర్థిక సహకారం వలన ఈ సంకలనాలు అతి తక్కువ ధరకు తెలుగు పాఠకులకు అందు తున్నాయి.

**తానా** సంస్థకు, దాని ప్రస్తుత అధ్యక్షులు
శ్రీ **తోటకూర ప్రసాద్** గారికి...

ఈ విషయంలో ఎంతో చొరవ తీసుకొని ఈ సంకలనా లను తమవిగా భావించి, అభిమానించే ఆత్మీయ మిత్రులు, **తానా** ప్రచురణల కమిటీ ఛైర్ పర్సన్ శ్రీ **జంపాల చౌదరి**గారికి...

హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాం.

# కథాక్రమం


| | | | | |
|---|---|---|---|---|
| 1. | H. నరసింహం ఆత్మహత్య | ... | డా॥ వి. చంద్రశేఖరరావు | 13 |
| 2. | కొత్త రంగులద్దుకున్న కల | ... | బెజ్జారపు రవీందర్ | 21 |
| 3. | చిత్రలేఖ | ... | మధురాంతకం నరేంద్ర | 29 |
| 4. | గెట్ పబ్లిష్డ్ | ... | మహమ్మద్ ఖదీర్‌బాబు | 43 |
| 5. | చిట్టచివరి సున్నా... | ... | భగవంతం | 67 |
| 6. | ట్రోజన్ హార్స్ | ... | పసుపులేటి గీత | 93 |
| 7. | గారడీ | ... | తల్లావఝ్ఝల పతంజలి శాస్త్రి | 109 |
| 8. | పాఠాంతరం | ... | వాడ్రేవు చినవీరభద్రుడు | 117 |
| 9. | రణనినాదం అను 7 ఎపిసోడ్ల కథ | ... | పెద్దింటి అశోక్‌కుమార్ | 129 |
| 10. | కాక్‌టెయిల్ | ... | సతీష్‌చందర్ | 139 |
| 11. | అతీతం | ... | రామా చంద్రమౌళి | 149 |
| 12. | ఇన్‌సైడర్ | ... | చింతపట్ల సుదర్శన్ | 157 |
| 13. | నిశ్శబ్ద స్వరం | ... | కాశీభట్ల వేణుగోపాల్ | 167 |
| | కథలు - కథకులు, 21 సంకలనాల కథల సూచి | | | 175 |
| | సంకలనాలు - ఆవిష్కరణలు | | | 182 |

# కాలానికనుగుణమైన కథలు

## కాసిరెడ్డి నవీన్

కథలు మనల్ని సృష్టిస్తాయి. కథలతో మనల్ని మనం ఆవిష్కరించుకుంటాం. మన తల్లిదండ్రులు చెప్పే కథలు, తాతలు అమ్మమ్మలు చెప్పే కథలు, ముత్తాతలు చెప్పిన కథలు, మనం చదువుకునే కథలు మన వ్యక్తిత్వం రూపుదిద్దుకోవడానికి సహకరిస్తాయి. ఒక్కమాటలో చెప్పాలంటే కథలు మన జీవితంలో భాగం. జీవన విధానంలో భాగం.

మనం చదివే కథల నుండి భావావేశాన్ని, ఆచార వ్యవహారాలను, పాత్రల తీరుతెన్నులను మనలోకి ఆవిష్కరించుకోవడానికి ప్రయత్నం చేస్తాం. కథలు రాయటం ఒక బాధ్యత. కథలు చదవడమూ అంతే బాధ్యత. ఎందుకంటే మాటకి, రచనకి ఉన్న శక్తి అపారమైనది కనుక. అందుకే రచయితకు కథలు రాయడం అసిధారావ్రతం.

ఓ ఆంగ్ల రచయిత అన్నట్టు కథలు లేకపోతే మనకేమీ లేనట్లే లెక్క. అందుకే వందల యేళ్ళుగా ఒక తరం నుంచి మరో తరానికి, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి, ఒక జాతి నుంచి మరో జాతికి కథలు ప్రవహిస్తూనే ఉన్నాయి. తరాలుగా మనుషుల మనుగడను, వ్యక్తిత్వాలను రూపుదిద్దుతూనే ఉన్నాయి. అంతేకాదు, ఒక సామాజిక సందర్భం నుండి మరొక సామాజిక సందర్భంలోకి మనిషి చేసే ప్రయాణానికి ప్రతీకలు కథలు.

చరిత్రలోనూ, మానవ పరిణామక్రమంలోనూ ఒక సంవత్సర కాలం అతి చిన్నదే కావచ్చు. కానీ, సాహితీచరిత్రలో సంవత్సరకాలం విలువ తక్కువది కాదు. పైగా, ఇటీవల కాలంలో వేగవంతంగా జరుగుతున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక మార్పుల నేపథ్యంలో సంవత్సరకాలానికి చెప్పుకోదగిన విలువే ఉంటుంది. దురదృష్టవశాత్తూ మన పాలకులకు ఈ స్పృహ ఉన్నట్లు లేదు. సమస్యల్ని, సమాధానాల్ని దశాబ్దాలుగా నానబెట్టడం వీరికి అలవాటై పోయింది. ఎక్కడో ఎందుకు, రగులుతున్న తెలంగాణానే తీసుకుందాం. ఇంతకాలం ఈ సమస్యను తేల్చకుండా, పరిష్కరించకుండా సాగలాగటం

కాలం విలువ ఏమాత్రం తెలియని ఈ పాలకులకే చెల్లింది. లేదూ తెలిసినా తెలియనట్లు ఉండడమూ వీరికే చెల్లింది. ఇదంతా ఎందుకంటే, సంవత్సర కాలం ఎంతో విలువైందని చెప్పటమే.

ఒక సంవత్సర కాలంలో వెలువడిన కథలను అంచనా వేసుకొని భవిష్యత్తులోకి ప్రయాణం చేయడానికి ఈ సంకలనం ఒక అవకాశం. ఈ సంకలనంలో డజన్ల పైగా కథలు రాసిన సీనియర్ కథకుల నుండి ఇప్పుడిప్పుడే కథలు రాస్తున్న కొత్త తరం రచయితల కథలూ ఉన్నాయి.

సమాజంలో నెలకొన్న సంక్లిష్ట వాతావరణం వల్ల రచయితలు తమలోని అంతర్లోకాలను, బహిఃరంతర్లోకాల ఘర్షణలను చిత్రించడానికి ప్రయత్నం చేశారు. ఇదీ ఈ సంవత్సరం కథల్లో కనబడే ప్రధాన ధోరణి. మరొకటి- సమాజంలో నెలకొన్న అమానవీయ ధోరణి పట్ల నిరసన వ్యక్తం చేయటం. ఇవికాక, తెలంగాణ ప్రాంతంలో ప్రత్యేక రాష్ట్రం కోసం సాగుతున్న ఉద్యమాన్ని చిత్రించిన కథలు మరికొన్ని. ఏ ఉద్యమమైనా కవిత్వంలోకి ప్రవహించినంత తేలిగ్గా కథల్లోకి తర్జుమా కాలేదు. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష కథల్లోకి రావడానికి దాదాపు అర్ధ దశాబ్ద కాలం పట్టింది.

ఈ సంవత్సరం వెలువడిన కథలకు చిన్న నమూనాలాంటిది ఈ సంకలనం. ఎందుకంటే, ఈ మూడు ప్రధాన ధోరణులు ఈ సంకలనంలోని కథల్లో చోటు చేసుకున్నాయి. ***చిత్రలేఖ, చిట్టచివరి సున్నా..., ట్రోజన్‌హార్స్, కాక్‌టెయిల్, అతీతం, ఇన్‌సైడర్-*** ఈ కథలు బహుశా ఈ కాలంలో మాత్రమే రావడానికి అవకాశమున్న కథలు. సమాజంలోని సమస్యలు సంక్లిష్టతను సంతరించుకున్నపుడు రచయిత సైతం ఆ సంక్లిష్ట రూపంలోనే కథ చెప్పటం అనేది ఒక అనివార్య పరిణామం.

***గెట్ పబ్లిష్డ్, గారడీ, పారాంతరం, నిశ్శబ్ద స్వరం*** కథల్లో వ్యక్తమయ్యే నిరసన మృగ్యమవుతున్న మానవవిలువల పట్ల నిరసన కావచ్చు, లేదా నేటి సమాజంలో చోటు చేసుకుంటున్న అమానవీయ ధోరణి పట్ల నిరసనా కావచ్చు.

***H. నరసింహం ఆత్మహత్య, కొత్తరంగులద్దుకున్న కల, రణనినాదం అను 7 ఎపిసోడ్ల కథ-*** ప్రత్యేక రాష్ట్రం కోసం తెలంగాణలో సాగుతున్న ఉద్యమాన్ని ఆవిష్కరించిన కథలు. ఈ మూడు కథలూ రూపం రీత్యా దేనికవే భిన్నమైనవి.

ఆఖరుగా ఒక్కమాట- ఇదంతా వస్తువుకు సంబంధించిన చర్చ. ఇంతకీ కథా రూపం, నిర్మాణం ఎలా ఉన్నాయి? ఈ విషయాన్ని కథలు చదవబోతున్న పాఠకులకే వదిలేస్తున్నాను.

*హైదరాబాద్, 5 నవంబరు 2011*

ఈ కథల్ని చదివే ముందు ఓ చిన్న కథ

# కథ నాకేమివ్వాలి?

## పాపినేని శివశంకర్

కథ 2010కి ముందుమాట రాయాలి. రేపటిలోపు పంపించకపోతే నవీన్ కలలో కొస్తాడు. అర్ధరాత్రి హఠాత్తుగా లేచి కూర్చున్నాడు శివం. ఎదురుగా టీపాయి మీద కాగితాలు. పక్కనే చదరంగం బల్ల పరిచి ఉంది. ఇప్పుడు ఆటంటే కుదిరే పని కాదు.

టీవీ సీరియళ్లు, సంచలనవార్తలు, ప్రేమ సరుకు సినిమాలు, సెలెబ్రిటీ క్రికెట్టులు- అన్నీ విశ్రమించిన ప్రశాంత నిశ్శబ్దంలో ఆలోచనా వలయంలోకి వెళ్లాడు శివం. అంతలో హాల్లోకి దూసుకొచ్చాడు శంకరం.

“రా, రా. ఈమధ్య మరీ నల్లపూసవై పొయ్యావు. చదరంగం బల్ల దుమ్ము కొట్టుకుపోయింది,” అంటూ శివం తన ‘ఆత్మీయుణ్ణి’ ఆహ్వానించాడు.

“ఈ నిశా ప్రశాంతవేళ నీతో ఒక ఎత్తు వేద్దామనే వచ్చా. మరి ఈ కాగితాలన్నీ ఏమిటి?” అడిగాడు శంకరం, కుర్చీలో కూర్చుని, బల్ల మీద పావులు సర్దుతూ.

“ఇప్పుడా?” ఆశ్చర్యపోతూ తన పని చెప్పాడు శివం. “ఉదాహరణకి నేనే కథారచయితని, నువ్వే పాఠకుడివి అనుకో. రచయితనుంచి నువ్వేం ఆశిస్తావు?”

శంకరం నవ్వాడు. “ముందుగా ఈ చదరంగం బల్లమీద నువ్వొక కథ రాయాలని కోరతాను.”

“పోదూ బడాయి. మరీ బల్లమీద ఎట్లా రాయటం?” అడిగాడు శివం.

“మరీ అంత అమాయకంగా అడిగితే ఎట్లా? అంటే చదరంగం ఆట మీద ఒక కథ ఎందుకు రాయరాదు? నీ అభిమాన అలెఖిన్ మొదలు ఆనంద్

దాకా ఎంతమంది గొప్ప ఆటగాళ్లు లేరు? ఎన్ని వ్యూహాలు, ప్రతివ్యూహాలు, వేసిరాజులు, తోసిరాజులు, తెరచిరాజులు లేవు? 'వడ్లగింజలు' కథ చదవలా?''

''అంటే నీ ఉద్దేశం దేనిమీదైనా రచయిత రాయొచ్చుననేగా?''

''అవును. జీవితవలయం విస్తరిస్తున్నట్టు కథా వైశాల్యం కూడా పెరగాలి. పీడిత జన ఉద్యమాలు, ప్రాంతీయతలు, అస్తిత్వవాదాలు, ప్రతివాదాలు, కుటుంబ సమస్యలు- ఇవీ, ఇటువంటివన్నీ అవసరమే. అయితే ఇంకా మరెన్నో అదృశ్య ప్రాంతాల్లో, కాలిదారులు లేని అడవుల్లో నువ్వు(రచయిత) సంచరించాలి. అరణ్యమున హరీంద్రగర్జనలు అన్వేషించాలి. ఈ అన్వేషణలో బాహ్య ప్రపంచం ఎంత అవసరమో అంతర ప్రపంచమూ అంతే అవసరం. బయటి మనిషి, లోపలి మనిషి - ఇద్దరూ కావాలి. ఇద్దరి నడుమ సంఘర్షణా కావాలి.'' చెప్పాడు శంకరం.

''బాగుంది.''

''ఇంకా చాలా ఉంది. చాలసార్లు సమస్యలన్నీ రచయితే ఆలోచించి, విశ్లేషించి, పరిష్కరించే బాధ్యత తీసుకుంటున్నాడు. అంతగా మరీ బరువులన్నీ భుజానికెత్తుకోవాల్సిన పని లేదనుకుంటా. తన అనుభవ వ్యక్తీకరణతో పాటు సమాంతరంగా నన్ను, అంటే పాఠకుడిని ఆలోచింపజేస్తూ నడిపిస్తే చాలు. అతడు నాకు ప్రవక్తగా గాక స్నేహితుడుగా ఉండాలి. నిజానికి రచయితెప్పుడూ సాధకుడే, బోధకుడు కాడు.''

''నిజమే'' అన్నాడు శివం.

''రకరకాల వాదాల గురించి నువ్వు ఆవేశంతో రాస్తున్నప్పుడు అంతిమంగా అవి నా మనస్సును విశాలం చేస్తున్నాయా, లేక సంకుచితం చేస్తున్నాయా అని ఆలోచిస్తా. ఏ వాదమైనా దేనిమీదైనా కోపించవచ్చు. కానీ నాలో ద్వేషాగ్ని పెంచగూడదు. సంస్కార పరిణతి పెంచాలి.'' అన్నాడు శంకరం.

''ఇంకా చెప్పు, పాఠకుడుగా'' అడిగాడు శివం.

''సామాజిక సమస్యల్ని నిజాయితీగా చిత్రించటం ఒక ఎత్తు. దాని మూలాల్ని అన్వేషించటం మరో ఎత్తు. ఆపైన, ఆ కాలానికి చెందిన కథని నాలుగు కాలాలపాటు చదివించగలగటంలో ఉంది రచయిత గొప్పతనం. మంచి

కథలే కాదు, నాకిప్పుడు క్లాసికల్ స్థాయి కథలు కావాలి. ఇప్పటికీ వెనకటి వాళ్ల కథలే మళ్లీ మళ్లీ ఎందుకు తలపొయ్యాల్సి వస్తుందంటావు?'' అడిగాడు శంకరం.

''దీనిగురించి నేనింకా ఆలోచించాలి. నువ్వేదో సరైన దిశలోనే మాట్లాడుతున్నట్టున్నావు. చదరంగంలో ఒక్కొక్క ఎత్తు వేస్తున్నట్టుగా ఉంది'' అన్నాడు శివం.

''నా ముందు సీరియస్ కథలు, నాన్ సీరియస్ కథలు- రెండు వర్గాలుగా అవపడుతున్నాయి. పాఠకులూ ప్రాథమికంగా రెండు స్థాయుల్లో ఉన్నారు. నాన్ సీరియస్‌లీ సీరియస్ కథలు, సీరియస్‌లీ నాన్ సీరియస్ కథలు రావాల్సిన అవసరముందనుకుంటా. అప్పుడు నీలాంటి రచయితలు మరెంతో మంది పాఠకులకి చేరువవుతారు'' అని చెప్పాడు శంకరం.

''నీ మాటలేమిటో కొత్తగా ఉన్నాయి. వింటుంటే ఆలోచనల్లో, రచనల్లో మూసల్ని బద్దలుగొట్టటమే ఇవాళ రచయితల పని అని తోస్తుంది.''

''సరిగ్గా అదే. కథ నా లోపలి ఏకాకితనం తొలగించాలి. నన్ను శక్తిమంతుడిని చెయ్యాలి. చివరగా చెప్పాలంటే తిలక్ అన్నట్టు అంతరాంతర జ్యోతిస్సీమల్ని బహిర్గతం చెయ్యాలి.''

''నీ మాటల వల్ల నాకిప్పుడు రాయాల్సిందేమిటో వివరంగా తెలుస్తుంది'' చెప్పాడు శివం సంతోషంగా.

''అయితే మరి ఈ సంతోష సమయంలో ఒక ఎత్తు వేద్దాం, రా.'' అడిగాడు శంకరం, బల్లమీద రాజు ముందు పుట్టు గడి బంటుని రెండు గళ్లు ముందుకు జరుపుతూ.

''బలే వాడివే! ఇప్పుడు నేను ఇంటికున్న కిటికీలన్నీ తెరిచి అన్ని పవనాల్నీ ఆహ్వానించాలి'' చెప్పాడు శివం, కాగితాలు కలం అందుకొంటూ.

*గుంటూరు 3 నవంబర్ 2011*

డా॥ వి. చంద్రశేఖరరావు

# H. నరసింహం ఆత్మహత్య

# 1





డా॥ వి. చంద్రశేఖరరావు 13 ఏప్రిల్ 1959న ప్రకాశం జిల్లాలో జన్మించారు. వీరి మొదటి కథ ***నైట్ డ్యూటీ*** 1990లో ఆంధ్రజ్యోతి వారపత్రికలో అచ్చయింది. ***జీవని, లెనిన్ ప్లేస్, మాయలాంతరు, ద్రోహవృక్షం*** కథాసంపుటాలు, మూడు నవలలు వెలువడ్డాయి. ఐదు హంసలు నవల ఆటా బహుమతిని, ఆకుపచ్చని దేశం చతుర నవలల పోటీలోను, నల్లమిరియం చెట్టు నవ్య నవలల పోటీలోను బహుమతులు గెల్చుకున్నాయి. కొన్ని కథలు ఇతర భాషల్లోకి అనువాదమయ్యాయి. రైల్వే ఫైనాన్స్ విభాగంలో ఉద్యోగం.

*చిరునామా: చైతన్యపురి, 3వ లైను, కొరిటపాడు, గుంటూరు - 522 007*
*vcsrao@gmail.com Ph.: 94412 78189*



కోఠీ ఉమెన్స్ కాలేజీ వెనుకన, ఇరుకిరుకుగా ఉన్న ఒక గల్లీలో నేను పుట్టాను. సెటిలర్, ఔట్‌సైడర్, ఆంధ్రా పోరీ వగైరా లేబుల్స్ నాకం టించినా, నేను హైదరా బాదీనే. కోస్తా జిల్లాల మందం, పొగరు, ఆధి పత్య భావజాలం వగైరాల మాట అటుంచి, నా పాతికేళ్ళ జీవితం, సారం హైదరాబాదే. నేను ఇక్కడే పెరిగాను. ఇక్కడే చదువుకున్నాను. మా నాన్నకు కూడా గుర్తులేదు, ఎన్నేళ్ళ క్రితం ఇక్కడికి వచ్చాడో?

హైదరాబాద్ రోడ్లపైనే నా బాల్యమంతా గడిచిపోయింది. గుర్తు పట్టలేనంతగా ఆ రోడ్ల రూపం మారినా, అపార్ట్‌మెంట్లు, రంగు దీపాలు, పెద్దపెద్ద మాల్స్- అయినా ఆ రోడ్లపై పాదం పెట్టగానే ఒక గాఢమైన పరిమళం, నన్ను ఇప్పటికీ చుట్టుముట్టుతుంది. సజీవమైన భాష, ఆత్మీయమైన పలకరింపు, ఎరుపురంగు మెహందీలు, గాలిపటాలు, పురాతనమైన ఆత్మలకు సరికొత్త అలంకరణలు, రోడ్లను చూడగానే, జ్ఞాపకాల ప్రదర్శన నన్ను వివశురాల్ని చేస్తుంది. యాకుబ్‌పురా, ఉస్మాన్ గంజ్, నయాపూల్, కింగ్‌కోఠీ, సుల్తాన్‌బజార్, నాంపల్లి, మలక్‌పేట... పేర్లు అవే అయినా, వాటి పూర్వ రూపం ఇప్పుడు లేదు. ఆత్మలు ఖాళీ చేసిపోయిన ప్రాసాదాల్లా.

మేమూ సిటీని వదిలి ఔట్‌స్కర్ట్‌కి వచ్చేశాము. ఖరీదైన షాపులు, మాల్స్, హోటళ్ళు, బ్యాంక్‌లు, కలల బేహారులకు మా రోడ్లని ఇచ్చే శాము. పాతికేళ్ళనాటి నిసర్గ సౌందర్యం, మెలాంకోలీ, మనుషుల వాసన ఇప్పుడు లేదు. ఇప్పుడీ బజార్లలో నడవలేనంత రద్దీ. ఎప్పుడైనా సెలవు రోజున, నరసింహతో కలసి ఈ రోడ్లపై నడిచేదాన్ని. నాలాగే ఈ రోడ్ల స్పర్శ కోసం వచ్చినవాళ్ళతో రోడ్డు సముద్రంలా ప్రత్యక్షమయ్యేది. మేమిద్దరం, రోడ్లపై ఈదులాడి, అలిసిపోయి వడలిపోయి ఇళ్ళకు చేరతాము. ఒక్కోసారి షాపింగ్ నెపంతో అమ్మతోటి అబిడ్స్ అంతా తిరుగుతాను. పాత పుస్తకాల సాకుతో ఆదివారాలు తిలక్‌రోడ్డులో గడుపుతాను. అక్కడే తమ్ముడు తన గర్ల్‌ఫ్రెండ్‌ని పరిచయం చేశాడు. ఆ అమ్మాయి, చార్మినార్ వెనుకనున్న గల్లీలో ఉండేదాన్నని చెప్పి నప్పుడు, నాలో గొప్ప ఉద్వేగం. ఆ అమ్మాయి చేతుల్ని నా అరచేతుల మధ్య వుంచుకొని, మృదువుగా నిమురుతూ, చార్మినార్‌ను నా రెండు

బాహువుల మధ్య కౌగలించుకొన్న అనుభూతిని పొందుతూ, ఆ అమ్మాయి రంజాన్ మాసపు కథల్ని చెబుతుంటే, రెప్పవేయకుండా అట్లాగే వింటూ, చూస్తూ. నా భాష ఉర్దూ యాసని, ఇరానీ టీ ఘుమఘుమల్ని నింపుకొన్నట్లుగా ఉంటుంది. నేను మా నాన్న పుట్టిన ఊరు కూచిపూడి వెళ్ళినప్పుడు మా బంధువులంతా, నా భాషను చూసి నవ్వడం నాకింకా గుర్తే.

ఎర్లీ టీన్స్‌లో గోల్కొండ నా ఎడ్వేంచర్ స్పాట్. ఫలక్‌నామా నా రహస్య డేటింగ్ ప్లేస్ (నరసింహంతో). ఆ రోజుల్లో ప్రేమికులకు కొన్ని ప్రత్యేక ప్రదేశాలు ఉండేవి. ఇందిరా పార్కు, టాంక్‌బండ్, బిర్లా మందిర్ (ముఖ్యంగా మెట్లపైన) గండిపేట చెరువు. యూనివర్సిటీ లోపలి రోడ్లు కూడా ప్రేమలతలు అల్లుకుపోడానికి అనువుగా ఉండేవి. ఇప్పట్లా కాకుండా, ఆ రోజుల్లో సిటీలో వాన గొప్ప రొమాంటిక్‌గా ఉండేది. రోడ్లు, మర్యాదపూర్వకమైన ప్రదేశాల్లా ఉండేవి (ఇప్పుడీ రోడ్లు కార్ల వరదతో, క్రిమినల్స్ తో నిండిపోయాయి). ఎర్ర రంగు డబుల్ డెక్కర్ బస్సులో కూర్చుని పగటి కలలు కనడం నా హాబీ. మా యింటి ఎదురుగానే నరసింహం ఇల్లు ఉండేది. వాళ్ళది డాబా యిల్లు. పిట్టగోడ, నిచ్చెన సాయంతో మిద్దెపైన సాయంకాలాలు గడిపేవాళ్లం. అప్పట్లో బ్రూస్‌లీ మా హీరో. 'బోనియమ్', 'అబ్బా' మా ఇన్స్పిరేషన్. వేడి వేడి టీ, గజల్ పాటలు, పుల్లారెడ్డి స్వీట్సు, సంగీత్‌లో ఇంగ్లీషు సినిమాలు, మాకు ప్రియమైన విషయాలు. గాలిపటాలు, మా జీవితంలో ముఖ్యమైన డిస్కవరీ. నరసింహం వాళ్ళ అక్క నా దృష్టిలో గొప్ప సౌందర్యమూర్తి. లంబాడా స్త్రీలలో ఉండే మైదానాల సౌందర్యం తనలో ఉంది. వెడల్పాటి కళ్ళు, సముద్రంలా ప్రవహించే జుట్టు, దువ్వెనతో ఆ జుట్టును సాపు చెయ్యటం, నాకూ, నరసింహానికి ఇష్టమైన పాస్ టైమ్. ఆమె పేరు కాంత. ఆమె గుండెలు నన్ను సమ్మోహితం చేసేవి. పర్వతాలు, నదులు, వెన్నెల, పుప్పొడి కలగలిసినట్లు ఉండే గుండెలు నాలో అసూయను కలిగించేవి. ఆమె స్నానం చేసే టప్పుడు, వీపు రుద్దే నెపంతో ఆమె స్తనాల్ని ముట్టుకునేదాన్ని. ఆమెను పెళ్ళి చేసుకో వటం కోసం, ఏ రాజకుమారుడో వస్తాడనుకునేదాన్ని. కనీసం అమెరికా సంబంధం (కట్నం లేకుండా). కానీ కాంత ఒకరోజు అదృశ్యమైపోయింది. చచ్చిపోయింది, అని చెప్పేవాడు వాళ్ళ నాన్న. నరసింహాన్ని ఆ మాట అడిగితే ముఖం మాడ్చుకునేవాడు. మౌనంగా మారిపొయ్యేవాడు. ఆమె గుర్తుకొచ్చినప్పుడు, నాకు నా చిన్ననాటి హైదరా బాద్ బజార్లు గుర్తుకొచ్చేవి.

నరసింహం ఇంట్లో జరిగే విందులు నాకెంతో యిష్టం. నరసింహంతో కలిసి, ఒక ఆదివారం తాగిన (వాళ్ళ పల్లెటూరులో) వెచ్చటి కల్లు, ఇప్పటికీ నాకో థ్రిల్. దుప్పి మాంసాన్ని నరసింహంతో పాటు రుచి చూశాను. నరసింహం కాస్త మొరటుగా ఉంటాడు. ఏకవచనం, బహువచనంలాంటి భాషా నియమాలు పట్టించుకోడు. మా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=487**